క్లుప్తంగా

వేతన బకాయిలు చెల్లించాలని డిమాండ్



నినాదాలు చేస్తున్న ఆయాలు

నగరి : ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఆయాలు, వాచ్‌మన్‌కు 5 నెలలుగా బకాయి పడిన వేతనాలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య, స్కూల్ ఆయాల సంఘం జిల్లా కార్యదర్శి జయ కుమారి డిమాండ్ చేశారు. ఆదివారం నిర్వహించిన అసోసియేషన్ సమావేశంలో వారు మాట్లాడుతూ జీతాలు సక్రమంగా అందక కుటుంబ పోషణ కూడా కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాల ప్రాంగణం, బాత్ రూమ్‌లు శుభ్రం చేసేందుకు చీపుర్లు, సబ్బులు, ఫినాయిల్, గ్లౌజ్‌లు, కాళ్లకు చెప్పులు, గుర్తింపు కార్డులు, యూనిఫామ్ మంజూరు చేయాలన్నారు. 108 జీవో ప్రకారం రూ.11,500 వంతున జీతాలు జమ చేయాలని కోరారు. సమావేశంలో అసోసియేషన్ నేతలు లక్ష్మి, గీత, కళా, సరస్వతి, తులసి, మంజుల, ఏఐటీయూసీ నేతలు నాగభూషణం, మూర్తి, సదాశివం, సీత, యమున, వేణి పాల్గొన్నారు.

నిబంధనలు బేఖాతర్!



ఏడో నంబర్ చౌక దుకాణం

పాలసముద్రం : మండలంలో రెవెన్యూ అధికారులు యథేచ్ఛగా నిబంధనలను తుంగలో తొక్కుతున్నారు. అధికార పార్టీ నేతలతో కుమ్మక్కై కొద్ది రోజుల క్రితం పాలసముద్రంలో 7వ నంబర్ దుకాణం డీలర్ రాజీనామా చేశారు. ఈ షాపుపై కన్నేసిన టీడీపీ నేత వెంటనే రంగంలోకి దిగి అధికారులతో మాట్లాడి తన భార్యకు డీలర్ పోస్టు ఇప్పించేశాడు. అధికారులు సైతం ఎలాంటి అర్హతలు పరిశీలించకుండానే సదరు నేత సతీమణికి డీలర్‌షిప్ కట్టబెట్టేశారు. నిబంధనల మేరకు డీలర్ షాపు కావాలంటే సొంత భవనం, ప్రతి నెలా నిత్యావసర సరుకులకు పంపడానికి డీడీ కోసం రూ.30 వేల నుంచి రూ.50 వేల వరకు నగదు కట్టుకోగలిగే వ్యక్తిని నియమించాలి. అలాగే ఎక్కడైనా డీలర్ హఠాత్తుగా తప్పుకుంటే స్వయం సహాయక సంఘంలోని సభ్యులను డీలర్‌గా పెట్టుకోవచ్చు. అయితే రెవెన్యూ అధికారులు మాత్రం ప్రభుత్వం నుంచి డిజేబుల్ పింఛన్ తీసుకుంటున్న ఒక మహిళకు డీలర్ పోస్టు ఇవ్వడంపై స్థానికులు విమర్శలు గుప్పిస్తున్నారు.

నేటి నుంచి ధనుర్మాస పూజలు

నారాయణవనం : మండలంలోని ఆలయాల్లో సోమవారం నుంచి ధనుర్మాస పూజలను నిర్వహించడానికి ఏర్పాట్లు చేశారు. తమిళ ధనుర్మాసం సోమవారం నుంచి జనవరి 13వ తేదీ వరకు ఆలయాలను వేకువ జామునే తెరిచి సుప్రభాతానికి మారుగా గోదాదేవి దివ్య ప్రవచనాలను నివేదిస్తారు. నిత్య, ధనుర్మాస పూజలను పూర్తి చేసి ఉదయపూర్వమే భక్తులను దర్శనానికి అనుమతిస్తారు. టీటీడీ అనుబంధ ఆలయాలైన పద్మావతీ సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి, అవనాక్షమ్మ, అగస్తీశ్వర, పరాసరేశ్వర, శక్తి వినాయక, వీరభద్ర స్వామి ఆలయాల్లో సోమవారం ఉదయం 6.45 గంటలకు ధనుర్మాస పూజలను నిర్వహిస్తున్నట్లు ఆలయ అధికారి నాగరాజు తెలిపారు. అలాగే పాలీశ్వర, తుంబీశ్వర, దూండి వినాయక స్వామి ఆలయాల్లో సోమవారం నుంచి ధనుర్మాస పూజలను నిర్వహిస్తారు. భక్తులు వేకువజామునే ఈ పూజలకు హాజరై అమ్మవారి కటాక్షం పొందాలని అర్చకులు తెలిపారు.

30 శాతం మధ్యంతర భృతి ప్రకటించాలి



మాట్లాడుతున్న మురళీకృష్ణ

శ్రీకాళహస్తి : ప్రభుత్వం ఉద్యోగులకు ఇచ్చిన హామీ మేరకు 30 శాతం మధ్యంతర భృతి ప్రకటించాలని ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మురళీకృష్ణ పేర్కొన్నారు. పట్టణంలోని సంస్థ కార్యాలయంలో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఉపాధ్యాయులకు యాప్‌ల భారం తొలగించి కేవలం బోధనకే పరిమితం చేయాలన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ.. ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులకు పరీక్షలకు సంబంధించి వంద రోజుల ప్రణాళికలో సెలవు దినాలు, ఆదివారాలు ఉండటంతో ఇబ్బంది పడుతున్నారన్నారు. ఉద్యోగులకు ఇవ్వాల్సిన డీఏ, పీఆర్సీ పాత బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో వెంకటముని, వెంకటాద్రి, మదన్‌మోహన్, రామసుబ్బయ్య, సుబ్రహ్మణ్యంరాజు పాల్గొన్నారు.

భక్తులకు అన్నదానం

శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తి పట్టణంలోని భాస్కరపేటలో వెలసిన చాముండేశ్వరి అమ్మవారి ఆలయంలో 108 రోజుల పాటు నిర్వహించిన బీజాక్షర సాహితీ శ్రీ లలితా సహస్రనామ కుంకుమార్చన మహాయజ్ఞం ఆదివారంతో పూర్తయింది. దీంతో పౌర్ణమి ని పురస్కరించుకుని చంద్రపూజ నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్టు చైర్మన్ చల్లా జయరామయ్య, పేర్నేటి సుబ్రహ్మణ్యం, పిచ్చుక సుబ్రహ్మణ్యం మునిరత్నం, రవిబాబు, నాగభూషణం, కన్నా నాగయ్య, బద్రి, మురళి పాల్గొన్నారు.



ఉత్తుత్తి ఉచిత బస్సు



ఉచిత బస్సు ప్రయాణానికి ఎదురుచూస్తున్న మహిళలు (ఫైల్)

- మహిళలకు ఇచ్చిన హామీ ఊసెత్తని ప్రభుత్వం

పాలసముద్రం: గద్దెనెక్కడమే లక్ష్యంగా టీడీపీ సూపర్ సిక్స్ హామీలు గుప్పించింది. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం.. రైతులకు పెట్టుబడి సాయం రూ.20 వేలు..ప్రతి నెలా మహిళలకు రూ.1500, యువతకు నిరుద్యోగ భృతి రూ.3 వేలు. స్కూల్‌కు వెళ్లే ప్రతి విద్యార్థికి రూ.15 వేలు అంటూ సూపర్ సిక్స్ హామీలు గుప్పించారు. టీడీపీ కూటమి పెద్దలు, సీఎం కుర్చీనెక్కిన చంద్రబాబు నాయుడు తూతూమంత్రంగా ఉచిత గ్యాస్ సిలిండర్లు ప్రారంభించారు. త్వరలోనే ఉచిత బస్సు ప్రయాణం అంటూ రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి ప్రకటించగా.. ఇంకో అమాత్యుడు నారా లోకేష్ రోడ్డు మ్యాప్ వేసి వచ్చే ఏడాది నుంచి పథకాల అమలుపై దృష్టి సారిద్దామన్నారు. ఏకంగా సీఎం చంద్రబాబే హామీలు చూస్తుంటే భయమేస్తుందని వ్యాఖ్యానించిన తీరుపై అన్ని వర్గాల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మహిళలకు ఉచిత ప్రయాణం లేనట్టేనా అని అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

ప్రచార ఆర్భాటం

టీడీపీ ఎన్నికల మేనిఫెస్టోలో సూపర్‌సిక్స్ పథకాలలో మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం ఒకటి. ఎన్నికల ముందు మహిళలు ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణం చేయొచ్చంటూ విస్తృతంగా ప్రచారం చేసుకున్నారు. టీడీపీ కూటమి పెద్దలు. గద్దెనెక్కి నెలలు గడుస్తున్నా కనీసం హామీల అమలు ఊసెత్తని ప్రయాణం ఇంకెప్పుడు అని ప్రశ్నిస్తున్నారు మహిళలు. ఆంధ్రప్రదేశ్ కంటే ముందుగా అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించి అధికారం దక్కించుకున్న కాంగ్రెస్ పార్టీ కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలలో వెంటనే ఉచిత ఆర్టీసీ ప్రయాణం అమలు చేసింది. తమిళనాడు రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఎప్పటి నుంచో అమల్లో ఉంది. అయితే ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ కూడా అదే ఫార్ములాను ఫాలో అయ్యి జోరుగా ప్రచారం చేపట్టింది. అయితే ఉచిత బస్సు హామీ నేటికీ కార్యరూపం దాల్చలేదు. చంద్రబాబునాయుడు ఉచిత బస్సు ప్రయాణం అని మభ్యపెట్టారని సుస్పష్టం కావడంతో మహిళలు ఉసూరుమంటున్నారు.

1,06,564 మంది మహిళలు

గంగాధరనెల్లూరు నియోజకవర్గంలో 18 సంవత్సరాల పైబడిన వారు మొత్తం 2,04,564 మంది ఉన్నారు. అందులో 18 సంవత్సరాలు పైబడిన మహిళలు 1,06,564 మంది మహిళలు ఉన్నారు. నియోజకవర్గంలో మహిళా ఓటర్లు పురుషుల కంటే ఎక్కువగా ఉన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇదే పరిస్థితి. అందుకోసమే మహిళా ఓటర్లను ఆకర్షించేందుకే ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం అని హామీలు గుప్పించారు. చిత్తూరు నుంచి గంగాధరనెల్లూరు నియోజకవర్గానికి ఏపీఎస్ ఆర్టీసీ డిపో నుంచి ప్రతి రోజు 53 సర్వీసులు నడుస్తున్నాయి. ప్రతి రోజు సగటున 40 శాతం మంది మహిళలు బస్సులో ప్రయాణాలు చేస్తున్నట్లు ఆర్టీసీ అధికారులు చెబుతున్నారు.

ప్రయాణంపై స్పష్టత లేదు

మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం హామీపై సీఎం చంద్రబాబు నాయుడు కనీస స్పష్టత ఇవ్వడం లేదు. రోడ్డు రవాణా శాఖ మంత్రి మాత్రం త్వరలోనే అని చెప్పడమే తప్ప ఎప్పటి నుంచి అనే విషయంపై స్పష్టత ఇవ్వకపోవడం శోచనీయం. ఆగస్టు 15 నుంచి అన్నారు. మళ్లీ దీపావళి నుంచి వదంతులు సోషల్ మీడియోలో హల్‌చల్ చేసిన విషయం అందరికీ తెలిసిందే. దీనికి తోడు ఏకంగా సీఎం చంద్రబాబునాయుడు సైతం సూపర్ సిక్స్ హామీలైతే ఇచ్చాం కానీ ఇప్పుడు పరిస్థితి చూస్తుంటే భయమేస్తోందని వ్యాఖ్యానించడం మహిళల అనుమానాలకు బలం చేకూర్చింది.

ఇదేం పద్ధతి



"మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం అని ఎన్నికల ముందు హామీ ఇచ్చి ఇప్పటి వరకు అమలు చేయలేదు. పక్క రాష్ట్రాల్లో అధికారం చేపట్టిన వెంటనే ప్రభుత్వం అమలు చేసింది కదా. ఇక్కడెందుకు అమలు చేయలేకపోతున్నారు. ఇదేం పద్ధతి. సూపర్ సిక్స్ హామీలు అన్నీ అమలు చేయాలి.

– రాణి, పాలసముద్రం, మాజీ సర్పంచ్

టీడీపీ తీరు సరికాదు



ఎన్నికల ముందు హామీలిచ్చేటప్పుడే ఆచరణకు సాధ్యామా అసాధ్యమా అని ఆలోచన చేయాలి. ఎన్నికల్లో గెలిచి ముఖ్యమంత్రి పీ ఠంలో కూర్చుని ఇప్పుడు హామీలు చూస్తుంటే భయమేస్తోందంటే ఎలా. టీడీపీ నాయకు లు ఆరోజు ఇంటింటికి వచ్చి మహిళలకు ఉ చిత బస్సు ప్రయాణం అని చెప్పి ఓట్లు వేసుకున్నారు. ఇప్పుడే ఉచి త ప్రయాణంపై అతీగతీ లేదు.

– లిల్లీ, ఆముదాల, సింగిల్ విండో మాజీ డైరెక్టర్

చంద్రబాబును నమ్మడమే తప్పు



చంద్రబాబు మాటలు నమ్మి ఓటెయ్యడమే తప్పు. ఇప్పుడు ఆలోచించి ఏం లాభం. మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం భ్రమనే అనుకోవాల్సి వస్తోంది. సంక్షేమ పథకాలు మనకందాలంటే ఎదురుచూస్తూ ఉండాలంతే. మహిళలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి.

– ఖీయూల్లా, తిరుమలరాజుపురం, దళితవాడ, గృహిణి

సరస్వతీదేవికి ప్రత్యేక పూజలు



పూజ నిర్వహిస్తున్న భక్తులు

నింద్ర: మండలంలోని కేఆర్‌పాళెంలో సరస్వతీదేవికి ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం చేపట్టారు.

దారి మరమ్మతుకు వినతి



బురదమయంగా దారి

నింద్ర: మండలంలోని అత్తూరులో ఎస్టీకాలనీ రోడ్డుకు మరమ్మతు చేయించాలని స్థానికులు విన్నవించారు. ఆదివారం వారు మాట్లాడుతూ చినుకు పడితే దారి బురదమయంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై సంబంధిత అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా ప్రయోజనం లేకుండా పోయిందని వాపోయారు. దారి సక్రమంగా లేకపోవడంతో పిల్లలు పాఠశాలకు వెళ్లేందుకు తీవ్రంగా ఇబ్బందిపడుతున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగు చర్యలు చేపట్టాలని కోరారు.

రౌడీషీటర్ల తీరు మారకుంటే కఠిన చర్యలు

రేణిగుంట (ఏర్పేడు) : రౌడీ షీటర్లు పద్ధతి మార్చుకోకపోతే చర్యలు తప్పవని ఏర్పేడు సీఐ జయచంద్ర హెచ్చరించారు. జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు ఆదేశాల మేరకు ఆదివారం రౌడీ షీటర్లకు ఏర్పేడు పోలీస్ స్టేషన్‌లో కౌన్సెలింగ్ చేశారు. అల్లర్లు, అలజడులకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. రౌడీ షీటర్లపై పోలీసు నిఘా ఉంటుందని, శాంతి భద్రతకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదన్నారు. రౌడీ షీటర్‌గా నమోదైన ప్రతి ఒక్కరూ బయట ప్రాంతాలకు వెళ్లే సమయంలో స్టేషన్ అధికారి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. రౌడీ షీటర్ల కదలికలపై ఏదైనా అనుమానం వస్తే వెంటనే అదుపులోకి తీసుకొని బైండోవర్ చేస్తామన్నారు.

బాలగురునాథీశ్వర స్వామికి ప్రత్యేక పూజలు



మొక్కులు తీర్చుకుంటున్న భక్తులు



పొంగళ్లు పెడుతున్న మహిళలు

పాలసముద్రం: మండలంలోని రాచపాల్యం గ్రామంలో వెలసిన బాలగురునాథీశ్వర స్వామికి ఆదివారం కార్తీక పౌర్ణమి పురస్కరించుకుని వివిధ అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం స్వామివారు ఎదుట వేదపండితులు వివిధ యాగశాల పూజలు చేశారు. మధ్యాహ్నం స్వామివారికి పూజలకు కావాల్సిన పూజ సామగ్రి, పొంగళ్లు తీసుకొచ్చి ఆలయ ఆవరణలో పొంగళ్లు పెట్టి నైవేద్యం సమర్పించారు. సాయంత్రం సుగంధ పుష్పాలతో అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. మొక్కులు ఉన్న మహిళలు పిండి దీపాలు వెలిగించారు. స్వామివారి దర్శించుకునేందుకు తమిళనాడు, కర్ణాటక భక్తులు కూడా తరలివచ్చారు.

వైభవంగా 'కార్తీక పౌర్ణమి'



ప్రత్యేక అలంకరణలో చంద్రమౌళీశ్వరుడు

నగరి : కీళపట్టు చంద్రమౌళీశ్వరస్వామి, కరకంఠేశ్వరస్వామి ఆలయాల్లో ఆదివారం వైభవంగా కార్తీక పౌర్ణమి పూజలు నిర్వహించా రు. మూల మూర్తుల కు ప్రత్యేక అలంకరణ చేశారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం చేశారు. నిర్వాహకుడు సుబ్రమణ్యం ఏర్పాట్లను పర్యవేక్షించారు.

అట్టహాసంగా బంగారమ్మ జాతర



అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు



వివిధ వేషధారణలో యువకులు

కార్వేటినగరం: నగరం గ్రామస్తులు కొంగు బంగారంగా కొలిచే శ్రీబంగారమ్మ అమ్మవారి జాతర వేడుకలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. వేకువ జామున బంగారమ్మ అమ్మవారిని సుప్రభాతసేవతో మేల్కొలిపి, పాలు, పెరుగు, పసుపు చందనం, తేనే, నారికేళ జలాలతో అభిషేకించారు. అనంతరం పట్టువస్త్రాలు, సుగంధ భరిత పుష్పమాలికలు, విశేష ఆభరణాలతో సుందరంగా అలంకరించారు. ప్రత్యేక వాహనంలో ప్రతిష్ఠించి గ్రామ వీధుల్లో మంగళవాయిద్యాల నడుమ అంగరంగ వైభవంగా ఊరేగించారు. భక్తులు ఇంటింటా కర్పూర హారతులు పట్టి మొక్కులు తీర్చుకున్నారు. అమ్మవారి ఆలయం వద్ద మహిళలు పొంగళ్లు వండి పిండి దీపాలతో నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. యువత వివిద వేషధారణలతో అమ్మవారికి మొక్కులు చెల్లించారు. గ్రామ పెద్దలు సాంప్రదాయ దుస్తువులు ధరించి అమ్మవారి సారెను గ్రామ వీధుల్లో ఊరేగించి సమర్పించుకున్నారు. బంగారమ్మ ఆలయం వద్ద నుంచి గ్రామ వీధులను విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. దీంతో గ్రామంలో ఆదివారం నుంచి జాతర సంబరాలు మిన్నంటాయి.

తెగుళ్ల నివారణతో అధిక దిగుబడి

- వేరుశనగ సాగుకు సన్నద్ధమైన రైతాంగం
- యాజమాన్యంతో నాణ్యమైన పంట
- రబీలో 283 హెక్టార్ల సాగుకు అవకాశం





విజయపురం సాగు చేసిన వేరుశనగ (ఇన్‌సెట్) తెగులు సోకిన పంట (ఫైల్)

విజయపురం : అత్యధిక **విస్తీర్ణం**లో సాగవుతున్న నూనె **గింజ** పంటలలో ముఖ్యమైన**ది** వేరుశనగ. దీని సాగుకు అనువైన తేలిక పాటి నేలలు, అధిక దిగుబడినిచ్చే రకాలు లభిస్తుండడంతో ఏటా పంట విస్తీర్ణం గణనీయంగా పెరుగుతోంది. అయితే వేరుశ**న**గను ఆశించే తెగుళ్ల కార**ణం**గా దిగుబడి బాగా తగ్గు**తోంది.** ఈ పరిస్థితుల్లో వేరుశన**గను ఆశించే** పురుగులు, వాటి నివార**ణతో** పాటు సాగులో యాజమాన్య పద్ధతులు పాటిస్తే మంచి దిగుబడి సాధించవచ్చు వ్యవసాయశాఖ అధికారులు సూచిస్తున్నారు.

- **ఎర్రగొంగళి పురుగు** : తల్లి పురుగు గోధుమ రంగులో ఉంటుంది. ఒక్కొక్క**టి** దాదాపు వెయ్యికి పైగా గు**డ్లని** వేరుశనగ ఆకులు, ఏక వార్షి**క గడ్డి,** రాళ్ల పైన పెడతాయి. వీటి **నుంచి వచ్చిన** పిల్ల పురుగులు గట్లు, పొలంలో ఉండే గడ్డి మొక్కలను ఆశించి వాటి పై ఉండే పచ్చదనాన్ని గోకి తింటాయి. బాగా ఎదిగిన గొంగళి పురుగులు వేరుశనగ ఆకులను, కొన్ని సార్లు పువ్వులను కూడా పూర్తిగా తినేసి రెమ్మలను మిగులుస్తాయి.
- **నివారణ** : మిథైల్ పారాథియాన్ లేదా క్వినాల్ ఫాస్ పొడి మందును ఎకరాకు 10 కిలోల చొప్పున చల్లాలి, నును పురుగు దశ గమనించగానే 5 శాతం (5 మి.లీ) వేప కషాయం పిచికారీ చేయాలి. ఎదిగిన గొంగళి పురుగుల నివారణకు లీటరు నీటికి డైమిథోయేట్ 2 మి.లీ. లేక మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ. ను కలిపి పిచికారీ చేయాలి. విషపు ఎర (వరి తవుడు 10 కిలోలు, బెల్లం 1 కిలో, లీటరు క్వినాల్ ఫాస్ లేక 350 మి.లీ. మిథోమిల్) చిన్న ఉండలుగా తయారు చేసి, పొలంలో సమానంగా చల్లితే పురుగును సమర్థవంతంగా అరికట్టవచ్చు.

• ఆకుముడత పురుగు : ఆకుముడత పురుగు విత్తిన 15 రోజుల నుంచి ఆశిస్తుంది. ఆకులపై గోధుమ రంగు మచ్చలు ఉంటాయి. వాటి లోపల ఆకుపచ్చ రంగులో నల్లని తల కలిగిన పిల్ల పురుగులు ఉంటాయి. ఇవి పచ్చదనాన్ని తినేయడం వల్ల ఆకులన్నీ ఎండి, కాలినట్లు కనబడతాయి.

- **వేరుపురుగు** : వేరుపురుగుల **తల్లి** పురుగులు తొలకరి **వర్షా**లు పడిన వెంటనే **భూ**మిలో నుంచి బయటకు **వ**స్తాయి. సమీపంలోని **వేప**, రేగు చెట్లను **ఆశి**స్తాయి. ఆడ పురుగులు **భూ**మిలో గుడ్లు పెడతాయి. **బాగా** ఎదిగిన వేరుపురుగు **'సి'** ఆకారంలో ఉండి మొక్క **వేర్లను** కత్తిరిస్తుంది. తేలికపాటి **తువ్వ నేలల్లో** ఎక్కువగా ఆశిస్తుంది. వేరుపురుగు చేరిన మొక్కలు వాడి, ఎండి చనిపోతాయి.
- **నివారణ** : లోతు దుక్కి చేయడం వల్ల వేరుపురుగు కోశస్థ దశలు బయట పడతాయి. దీంతో పక్షుల బారిన పడి, లేక ఎండ వేడికి చనిపోతాయి. ఫోరేట్ 10 శాతం గుళికలు ఎకరాకు 6 కిలోల గింజ విత్తేటప్పుడు వేయాలి. ఒక కిలో విత్తనానికి 6.5 మి.లీ. క్లోరిపైరిఫాస్ మందును కలిపి విత్తుకోవాలి.
- **నివారణ** : అంతర పంటలుగా జొన్న, సజ్జ 7:1 నిష్పత్తిలో వేయాలి. ఎకరాకు 4 లింగాకర్షక బుట్టలు పెట్టి రెక్కల పురుగు ఉనికిని, ఉధృతిని గమనించాలి. పొలంలో పరాన్న జీవులు 50 శాతం పైగా ఉన్నప్పుడు క్రిమిసంహారక మందులు వాడవలసిన అవసరం లేదు. మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ. లేక క్వినాల్ ఫాస్ 2.0 మి.లీ. లేదా వేపనూనె 5 మి.లీ. లేక నోవాల్యూరాన్ 1.0 మి.లీ. లేక క్లోరిపైరిఫాస్ 2.0 మీ. లీ. లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.
- **రసం పీల్చే పురుగులు (పచ్చదోమ, పేనుబంక, తామర పురుగులు)** : పచ్చదోమ వల్ల ఆకు మొనలు పసుపుపచ్చగా మారతాయి. పేనుబంక వలన మొక్కలు పేలగా అయిపోతాయి. తామర పురుగుల వలన ఆకులు ముడుచుకొని, మొక్కలు గిడసబారిపోతాయి.
- **నివారణ** : పేనుబంక, పచ్చదోమ నివారణకు డైమిథోయేట్ 2.0 మి.లీ. లేక మిథైల్ డెమటాన్ 2.0 మి.లీ. లేక మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. తామర పురుగుల నివారణకు ఎకరానికి మోనోక్రోటోఫాస్ 320 మి.లీ, వేప నూనె లీటరు, ఒక కిలో సబ్బు పొడిని 200 లీటర్ల నీటికి కలిపి విత్తిన 10 నుంచి 15 రోజుల వ్యవధిలో 2 సార్లు పిచికారీ చేయాలి.
- **కాయ తొలిచే పురుగు** : ఇది ఎక్కువగా కాయలు నిల్వ ఉంచినప్పుడు వస్తుంది. తల్లి పురుగులు గోధుమ రంగులో ఉంటాయి. వేరుశనగ కాయలపై గుడ్లను పెడతాయి. పిల్ల పురుగులు కాయలను తొలిచి విత్తనాల్లోకి వెళ్లి పొడిగా మారుస్తాయి. ఎదిగిన పురుగులు కాయలపై రంధ్రాలు చేసి బయటికి వస్తాయి. కాయలపై సంచులపై గూడు కట్టుకుంటాయి.
- **నివారణ** : కాయల్లోగానీ, విత్తనాల్లో గానీ తేమ శాతం 9కి మించి ఉండకూడదు. కిలో కాయలకు 5 మి.లీ. వేప నూనె లేదా కానుగనూనె కలిపితే దాదాపు 5 నెలల వరకు కాయతొలిచే పురుగు నుంచి వేరుశనగను కాపాడవచ్చు.

అజరామరం.. ఘంటసాల గానం



గాయకుడు విల్సన్ హెరాల్డ్‌ను సత్కరిస్తున్న అతిథులు, నిర్వాహకులు

తిరుపతి కల్చరల్ : తెలుగు పాట ఖ్యాతిని ప్రపంచస్థాయికి తీసుకెళ్లిన ఘంటసాల గానం అజరామరమని పలువురు వక్తలు కొనియాడారు. ఘంటసాల 102 జయంతిని పురస్కరించుకుని టీటీడీ సహకారంతో తిరుపతి ఫిలిం సొసైటీ ఆధ్వర్యంలో మూడు రోజులుగా మహతి కళాక్షేత్రంలో మనసు పరిమళించెనే పేరుతో చేపట్టిన సంగీత విభావరి ఆదివారం రాత్రితో ఘనంగా ముగిసింది. ఈ సందర్భంగా నిర్వహించిన ముగింపు సమావేశానికి ముఖ్య అతిథులుగా సినీ నటుడు ప్రదీప్, ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం, శాప్ చైర్మన్ రవినాయుడు, యోధ గ్రూప్ ఆఫ్ కంపెనీల చైర్మన్ యోగేష్, చదలవాడ సుమలత, ఎస్వీ సంగీత, నృత్య కళాశాల ప్రిన్సిపల్ సుమ ముద్దుబాల హాజరయ్యారు. వారు మాట్లాడుతూ ఘంటసాల కంఠస్వరం నుంచి జాలువారిన ప్రతి పాట అన్ని తరాలను ఉర్రూతలూగించే ఆణిముత్యాలన్నారు. అమర గాయకుడి పాటల మాధుర్యం అందించిన తిరుపతి ఫిలిం సొసైటీ నిర్వాహకులు అభినందనీయులని తెలిపారు. ఈ క్రమంలోనే గాయకుడు విల్సన్ హెరాల్డ్(చంద్రతేజ) ఘంటసాల పద్యాలను, పాటలను, భగవద్గీత శ్లోకాలను సుమధురంగా ఆలపించి ప్రేక్షకుల కరతాళధ్వనులు అందుకున్నారు. అలాగే సాయి శశాంక్, సుమనాస్, ప్రవస్తి, రాజు తమదైన శైలిలో ఘంటసాల యుగళ గీతాలను గానం చేసి శ్రోతల హృదయాలను రంజింపజేశారు. అనంతరం గాయనీ గాయకులను అతిథులు, నిర్వాహకులు జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు.

అంత్యక్రియలకు అష్టకష్టాలు!



చివరి మజిలీలోనూ మాకెందుకీ కష్టాలంటూ నందిమంగళం దళితవాడ వాసులు ప్రశ్నిస్తున్నారు. పుత్తూరు పురపాలక పరిధిలోని ఈ గ్రామ శ్మశాన స్థలం ముళ్లపొదలతో నిండిపోయి ఉంటుంది. అంత్యక్రియలు చేయాలంటే బతికున్న వారికి చచ్చే చావొస్తోంది. ఈ క్రమంలోనే గురువారం కురిసిన వర్షానికి శ్మశాన స్థలం నీటి మడుగులా తయారైంది. ఈ సమయంలో ఎవరైనా కాలం చేస్తే మా పరిస్థితి ఏంటని గ్రామంలోని 300 కుటుంబాల వారు వాపోతున్నారు. మున్సిపల్ అధికారులు స్పందించి శ్మశాన స్థలంలోని నీటిని తోడించి, ముళ్ల పొదలను తొలగించి, హద్దులు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

– పుత్తూరు